# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 246, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -04 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## మహాకుంభమేళా.. ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించిన ఐఎండీ



న్యూఢిల్లీ: జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా కు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది. అందులో ప్రతి 15 నిమిషాల కోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. అంతేకాకుండా రోజుకు రెండు సార్లు వాతావరణ సూచనలను జారీ చేస్తామని వెల్లడించారు.

## రాబోయే ఐదేళ్లలో కాలుష్య రహిత నగరంగా ఢిల్లీని తీర్చిదిద్దుతాం : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. దేశ రాజధాని రవాణా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు. గత నవంబర్ నుంచి ఢిల్లీలో కాలుష్య స్థాయి ఎక్కువగానే ఉన్నది. కాలుష్యాన్ని తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవడంతో పాటు ఢిల్లీలో బీఎస్-3 పెట్రోల్, మిగతా..2లో

## చైనాలో మరో మహమ్మారి.. హెచ్‌ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే..!




న్యూఢిల్లీ: ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహ మ్మారికి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ఇప్పుడు మరో వైరస్ వ్యాప్తి కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటాప్న్యూ మో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ బారి నపడి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో చేరుతున్నట్లు సమా చారం.

# విజన్ 2047 కోసం పనిచేస్తున్నా......

### ఆ నమ్మకం నాపై ఉంచండి.. స్వర్ణాంధ్ర సాధిస్తా



- విజన్ 2020 అంటే అప్పట్లో అందరికి అర్థం కాలేదు కానీ ఇప్పుడు అర్థం అవుతోంది
- సంపద సృష్టించినా ఆనందంగా ఉండటం ముఖ్యం
- విజన్ 2020 అంటే సమైక్యాంధ్రలో చాలా మంది తప్పుబట్టారు
- తాను కష్టాల్లో ఉన్నపుడు పూజ చేసి ఫలితాన్ని తన చేతికి ఇచ్చారు.
- స్వామీజీ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ 42 ఊర్లలో దత్తక్షేత్ర నాద యాత్ర- 2025ను ముఖ్యమంత్రి ప్రారంభించారు

నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన పూజ చేసి ఆ ఫలితాన్ని నా చేతికిచ్చారు. ఒక మంచి కోసం ఏ విధంగా ఆలోచిస్తారనేదానికి స్వామిజీ ఒక ఉదాహరణ. దత్త క్షేత్రాలు పెట్టి భక్తుల కోసం వస్తారన్నారు. స్వామీజీని ఎప్పుడు కలిసినా.. ఎన్నిసార్లు కలిసినా అక్కడే ఉండాలని అనిపిస్తుంది. ఆయన దగ్గర మనశాంతి దొరుకుతుంది.

విజయవాడ, : "స్వర్ణాంధ్ర నా సంకల్పం" అని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ). విజయవాడలో గణపతి సచ్చిదానంద స్వామీజీ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ 42 ఊర్లలో దత్తక్షేత్ర నాద యాత్ర- 2025ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... విజన్ 2020 అంటే అప్పట్లో అందరికి అర్థం కాలేదు కానీ ఇప్పుడు అర్థం అవుతోందన్నారు. ఇపుడు విజన్ 2047 కోసం పనిచేస్తున్నానని తెలిపారు. సంపద సృష్టించినా ఆనందంగా ఉండటం ముఖ్యమన్నారు.

## విజయవాడను కాపాడుకోవడంపై అవగాహనకు వచ్చాం: మంత్రి నిమ్మల



- గత సెప్టెంబరులో విజయవాడ నగరానికి వరదలు
- బుడమేరుకు గండ్లు
- సమీక్ష చేపట్టిన మంత్రులు నిమ్మల, నారాయణ
- ఈ నెలాఖరు కల్లా సీఎం చంద్రబాబుకు పూర్తి స్థాయి నివేదిక
- కేంద్రం నుంచి సాయం కోరాలని నిర్ణయం

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే: ఎమ్మెల్సీ కవిత డిమాండ్...



హైదరాబాద్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. (శుక్రవారం) మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే మిగతా..2లో

## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఏపీ మంత్రులు



- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు
- అధ్యయనం నిమిత్తం కర్ణాటకలో పర్యటిస్తున్న ఏపీ మంత్రులు
- నేడు కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

## ఆవిష్కరణలకు కేంద్ర బిందువు ఐఐటి హైదరాబాద్: భట్టి



- ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు.. ఆవిష్కరణలకు కేంద్రబిందువు
- ఆవిష్కరణల కర్మాగారం అంటూ తెలంగాణ డిప్యూటీ సీఎం ప్రశంసలు
- ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు వచ్చాయంటూ అభినందనలు
- 'ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్'ను ప్రారంభించిన భట్టి విక్రమార్క
- తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతామంటూ ప్రకటన

# భూ సమస్యలకు పరిష్కార భారతి

### భూ భారతితో రాష్ట్రంలోని రైతుల కు మెరుగైన రెవెన్యూ సేవలు

- భూభారతితో రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు
- కొత్త చట్టాన్ని నిజాయితీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే
- అన్నిరకాల భూసమస్యలకు పరిష్కారం లభించేలా కొత్త చట్టం తెచ్చాం : సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : భూ భారతితో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో రెవె న్యూ సేవల చట్టాన్ని నిజాయితీగా అమలు చే యాల్సిన బాధ్యత అధి కారులదేనని, ఈ చట్టం అమల్లోకి వస్తే రెవెన్యూ సేవలు సులభతరం అవుతాయని, భూ భారతితో రాష్ట్రంలోని రైతుల కు మెరుగైన రెవెన్యూ సేవలు అందు బాటులోకి వస్తాయని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త చట్టంతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సిఎం అన్నారు. తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టిజిటిఏ), మిగతా..2లో

ధరణితో రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయ ని ఈ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. రైతుల కు, ప్రజలకు రెవెన్యూ సేవలను వేగంగా, సులభంగా అందించే లక్ష్యంతోనే భూభారతిని తీసుకొచ్చినట్టుగా సిఎం వారితో చెప్పారు. జిల్లా స్థాయిలోనే అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారం లభించే విధంగా కొత్త చట్టాన్ని రూ పొందించామని సిఎం రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా రెవెన్యూ అధికారులకు సైతం వివిధ స్థాయిల్లో అధికారాలను కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## హైదరాబాద్ చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైకోర్టులో విచారణ



- 3,532 చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అంశంపై విచారణ
- 700కు పైగా చెరువులకు తుది నోటిఫికేషన్ ఇచ్చినట్లు న్యాయవాది వెల్లడి
- మిగిలిన చెరువుల తుది నోటిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్న ప్రభుత్వ న్యాయవాది

### కావాలంటే అద్దాలమేడ కట్టుకునేవాడిని..

# ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు

### జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు

ఇండియాను అతిపెద్ద ఉత్తత్తి దేశంగా మార్చాలన్నారు

పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు

పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి

ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని




న్యూఢిల్లీ: మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని మిగతా..2లో

## ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్.. లక్ష్యం ఇదే



అమరావతి, : అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ సర్కార్ శ్రీకారం చుట్టింది. స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ శుక్రవారం పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ- మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్‌ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది.

## రాబోయే ఐదేళ్లలో కాలుష్య రహిత నగరంగా ఢిల్లీని తీర్చిదిద్దుతాం : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

మొదటి పేజి తరువాయి

బీఎస్-4 డీజిల్ కార్లను రెండుసార్లు నిషేధించారు. ఇటీవల గాలి నాణ్యత సూచీ 350 వరకు చేరింది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ .. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3 కింద ఆంక్షలు మళ్లీ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కార్లపై మరోసారి నిషేధం విధించే అవకాశం ఉంది. అయితే, ఢిల్లీలోని వాతావరణ కాలుష్యానికి కారణాల్లో వాహనాలు ఉద్గారాలు సైతం ఒకటి. ఢిల్లీ రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడిని కేంద్రమంత్రి తెలిపారు. అదనంగా రూ.12500 కోట్ల సీఆర్ఐఎఫ్ ఫండ్‌ని సైతం ప్రకటించారు. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడానికి రహదారుల మంత్రిత్వ శాఖ ఏయే ప్రాజెక్టులను ప్రారంభించబోతుందో ఆయన వివరించారు. వాయు కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌లతో ఢిల్లీ ఇబ్బందులపడుతుందని.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఢిల్లీని ఆయా సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. ఢిల్లీలోకి ప్రవేశించే వాహనాల ఒత్తిడిని తగ్గించేందుకు కొత్త రోడ్డు ప్రాజెక్టులు ఎంతో దోహదపడుతాయన్నారు. కాలుష్యాన్ని క్లీన్ ఎనర్జీ ద్వారా తగ్గించనున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యంలో 40శాతం శిలాజ ఇంధనాల వినియోగమే కారణమని.. దాంతో ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, స్కూటర్లు, సీఎన్‌జీ వాహనాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కొత్త రోడ్ నెట్‌వర్క్‌తో వాహనాల రద్దీ తగ్గుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ చుట్టూ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఇప్పటికే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించిందని.. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాజెక్ట్ కింద.. ఢిల్లీ-కత్రా ఎక్స్‌ప్రెస్ వేతో కుండ్లి మనేసర్ పాల్వాల్ ఎక్స్‌ప్రెస్ వే.. లేదంటే వెస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా కనెక్టివిటీని అందించే ఫేజ్-2ని మంత్రిత్వ శాఖ ఖరారు చేస్తోంది. ఆయా రోడ్‌నెట్ వర్క్‌ల ద్వారా జమ్మూ కశ్మీర్, పంజాబ్ నుంచి వచ్చే వాహనాలు నేరుగా విమానాశ్రయం, ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేకు చేరుకునేలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కొత్త రోడ్ నెట్‌వర్క్ ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకి నేరుగా కనెక్టివిటీని అందిస్తుందని.. దాంతో రాజధానిలో రద్దీని తగ్గించడంలో సహాపడుతుంది. మహిపాల్‌పూర్, రంగ్‌పురి ప్రాంతాల్లో రోజువారీ ట్రాఫిక్ జామ్‌ను నివారించేందుకు ఐదు కిలోమీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించే యోచనలో ఉన్నట్లు గడ్కరీ వివరించారు. రూ.3,500 కోట్లతో ఈ సొరంగాన్ని నిర్మించనున్నారు. ఈ సొరంగం వసంత్ కుంజ్‌లోని శివమూర్తి, నెల్సన్ మండేలా మార్గ్‌లను కలుపుతుంది.

## చైనాలో మరో మహమ్మారి.. హెచ్‌ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే..!

మొదటి పేజి తరువాయి

హెచ్ఎమ్‌పీవీతోపాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్ -19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, దీనిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు వంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

కొవిడ్ తరహా లక్షణాలే....

ఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారిలో ప్రధానంగా కనిపిస్తుంటాయి. వైరస్ తీవ్రమైతే బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది. మూడు లేదా ఆరురోజుల వరకూ లక్షణాలు ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి లక్షణాలు వేర్వేరు వ్యవధిలో ఉంటాయి. కరోనా మాదిరిగానే ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ ఈజీగా సోకుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వాళ్లపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ దరి చేరకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. చేతులను తరచూ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రద్దీ ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండడం వంటివి తప్పనిసరిగా పాటించాలి. తద్వారా వైరస్ వ్యాప్తిని కాస్తమేర కట్టడి చేసే అవకాశం ఉంటుంది.

## మహాకుంభమేళా.. ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించిన ఐఎండీ

మొదటి పేజి తరువాయి

'రాబోయే మహా కుంభమేళాను దృష్టి లో పెట్టుకుని ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించాం. అందులో ప్రతి 15 నిమిషాలకోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చు. అంతేకాకుండా రోజుకు రెండు సార్లు వా తావ రణ సూచనలు ఈ వెబ్‌పేజీలో అందుబాటులో ఉంటాయి' అని మనీశ్ రణాల్కర్ తెలిపారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగా స్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50, 000 మరుగు దొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే: ఎమ్మెల్సీ కవిత డిమాండ్...

మొదటి పేజి తరువాయి

194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రిబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలి. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు. కానీ, భారతదేశంలో కులాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మ్రొక్కాలి. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేంది. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారు. పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారురస్కరిం. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. ఇందిరమ్మ రాజ్యమని ఇమనివాళ గొప్పలు చెప్పుర్రు. ఆమె హయాంలోనూ మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" ఆమె మండిపడ్డారు.

## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఏపీ మంత్రులు



అమరావతి : ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎన్నికల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కర్ణాటకలో పర్యాటిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీ హెూంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేడు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డిని, కర్ణాటక అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కర్ణాటకలో పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు.

# విజన్ 2047 కోసం పనిచేస్తున్నా....

మొదటి పేజి తరువాయి



ఆనందంగా ఉండాలంటే స్వామీజీల వల్ల సాధ్యమవుతుందని అన్నారు. స్వామీజీపై పెట్టిన నమ్మకంతో కొంత పాలకులైన తనపై పెడితే స్వర్ణాంధ్ర సాధిస్తామని చెప్పుకొచ్చారు. అందరూ యదార్థాలని కూడా చెప్పేలా ఉండాలని.. ప్రతి ఒక్కరికీ స్పిరిచాలిటీ ఉండాలని తెలిపారు. భగవంతుని ఆశీస్సులు మనకి ఉండాలన్నారు. గణపతి సచ్చిదానంద ఆశీస్సులు తీసుకోవటం ఆనందంగా ఉందని తెలిపారు. తాను కష్టాల్లో ఉన్నపుడు పూజ చేసి ఫలితాన్ని తన చేతికి ఇచ్చారన్నారు. మంచికోసం స్వామీజీ పరితపిస్తారని కొనియాడారు. స్వామీజీ ని ఎప్పుడు కలిసినా మన:శాంతి దొరుకుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

**రఘురామ కేసులో ట్విస్టు.. విచారణకు రాలేనంటూ..**

"గణపతి సచ్చిదానం స్వామీజీ దర్శనం చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఆయన ఆశీస్సులు తీసుకున్నా. ఒక మంచి మనసుతో స్వామీజీ ఆశీర్వదిస్తారు. సమాజం కోసమే స్వామీజీ పనిచేస్తున్నారు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన పూజ చేసి ఆ ఫలితాన్ని నా చేతికిచ్చారు. ఒక మంచి కోసం ఏ విధంగా ఆలోచిస్తారనేదానికి స్వామిజీ ఒక ఉదాహరణ. దత్త క్షేత్రాలు పెట్టి భక్తుల కోసం వస్తారన్నారు. స్వామీజీని ఎప్పుడు కలిసినా.. ఎన్నిసార్లు కలిసినా అక్కడే ఉండాలని అనిపిస్తుంది. ఆయన దగ్గర మనశాంతి దొరుకుతుంది. విజన్ 2020 అంటే సమైక్యాంధ్రలో చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ యదార్థ రూపాన్ని చూపిస్తోంది. ఇప్పుడు విజన్ 2047 స్వర్ణాంధ్ర దిశగా ఆలోచిస్తున్నాం. సంపద ఇవ్వడంలో ముందుకు వెళ్తాం. కానీ ఆనందంగా ఉండాలంటే స్వామీజీ వల్లనే సాధ్యం. భగవంతుడు ఆశీస్సులు కావాలంటే.. ఆ భగవంతుడికి దగ్గర చేసే వ్యక్తే గణపతి సచ్చిదానంద స్వామి. నాదస్వరంతో సమస్యలు పరిష్కారం చేసే శక్తి గణపతి సచ్చిదానంద స్వామి సొంతం. రాష్ట్రంలో స్వామీజీ ఉన్నంత వరకు శుభమే జరుగుతుంది. ప్రజలకు మంచి జరగాలని, దేవుడి ఆశీర్వాదం ఉండాలని స్వామీజీ భావిస్తున్నారు. నేను కూడా స్వామీజీ ఆశీస్సులతో ప్రజలకు ఆర్థిక స్వావలంబన కలగాలని, పేదరికం పూర్తిగా పోవాలని, ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఆశిస్తున్నా. దానికి స్వామిజీ ఆశీస్సులు ముఖ్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# భూ సమస్యలకు పరిష్కార భారతి

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ ఏ) నూతన సంవత్సర డైరీల ఆవిష్కరణ సిఎం రేవంత్రెడ్డి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి తో సిఎం రేవంత్ కొత్త ఆర్ఓఆర్ చట్టం, దానిలోని ప్రధాన అంశాల గురించి చర్చించారు. ధరణితో రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయ ని ఈ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. రైతుల కు, ప్రజలకు రెవెన్యూ సేవలను వేగంగా, సులభంగా అందించే లక్ష్యంతోనే భూభారతిని తీ సుకొచ్చినట్టుగా సిఎం వారితో చెప్పారు. జిల్లా స్థాయిలోనే అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారం లభించే విధంగా కొత్త చట్టాన్ని రూ పొందించామని సిఎం రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా రెవెన్యూ అధికారులకు సైతం వివిధ స్థాయిల్లో అధికారాలను కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా రెవెన్యూ అధికారుల, ఉద్యోగుల మీదనే ఉందన్నారు. భూభారతిలో కల్పించిన అధికారాల వికేంద్రీకరణతో క్షేత్రస్థాయిలోనే రైతులకు కావాల్సిన రెవెన్యూ సేవలు అందుబాటులోకి వస్తాయని సిఎం తెలిపారు. ఇదే కాకుండా ప్రతి రెవెన్యూ గ్రామంలోనూ ఒక రెవెన్యూ అధికారి ఉండేలా చూస్తానని సిఎం రేవంత్ హామీనిచ్చారు.

తహసీల్దార్ల బదిలీలను చేపట్టాలని సిఎంకు లచ్చిరెడ్డి వినతి

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో తహసీల్దార్లను వివిధ జిల్లాలకు బదిలీ చేశారని ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను నేటి వరకు కూడా సొంత జిల్లాలకు బదిలీ చేయలేదన్నారు. దీంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను లసిఎంకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిఎం సాధ్యమైనంత త్వరలోనే బదిలీల ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టనున్నట్టుగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్సింగ్ చౌహాన్, శ్రీనివాసులు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, మహిళా అధ్యక్షురాలు సుజాతచౌహాన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలకు కేంద్ర బిందువు ఐఐటి హైదరాబాద్: భట్టి

హైదరాబాద్ : ఐఐటీ హైదరాబాద్ ఒక విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు చిరునామా ఐఐటీ హైదరాబాద్ అని మెచ్చుకున్నారు. ఇది కలల కర్మాగారం అని పొగిడారు. ఐఐటీ హైదరాబాద్‌లో ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు, స్టార్టప్‌ల ద్వారా ఏకంగా రూ.1,500 కోట్ల ఆదాయం పొందిందని, ఇది చాలా అభినందనీయమైన మార్పు అని ఆయన వ్యాఖ్యానించారు. ఐఐటీ హైదరాబాద్ నిర్మాణం, అభివృద్ధిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని, ఆయన సీఎంగా ఉన్నప్పుడే పునాదులు పడ్డాయని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. నాడు తాను ఎమ్మెల్సీగా ఉండి భాగస్వామిని అయ్యానని, అది తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలోని ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో 'ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్'ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. దేశ పురోగతిలో ఐఐటీల పాత్ర చాలా కీలకమని, ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదని, దేశ నిర్మాణానికి వేదికలు అని పేర్కొన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. 2030 నాటికి 2 వేల మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుబడులు పెడతామని ఆయన చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్‌పై కూడా ఇన్వెస్ట్‌మెంట్లు పెడతామని ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్ఎండీఏ పరిధిలోని 3,532 చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అంశంపై హైకోర్టు విచారించింది. హైడ్రా విడుదల చేసిన ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కోర్టు ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 700కు పైగా చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన చెరువులకు సంబంధించి కూడా తుది నోటిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనల అనంతరం తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

## కావాలంటే అద్దాలమేడ కట్టుకునేవాడిని.. ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు

మొదటి పేజి తరువాయి




అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈడబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

## ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్.. లక్ష్యం ఇదే

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికలను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని స్కూళ్లకి వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఈ సందర్భంగా లోకేష్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్‌జీ విజన్ 2030కి ( ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, ఎస్‌టీఈఎమ్ లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ %-% ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం.

రికార్డు అమ్మకాలు.. ఒక్కరోజే రూ.9 కోట్ల మద్యం తాగేశారు

ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్‌తో కూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఏడాది రూ. 40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్‌తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1,500 ఖర్చు చేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20 మంది విద్యార్థులతో కూడిన నాలుగు బ్యాచ్‌లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు వెల్లడించారు.

## విజయవాడను కాపాడుకోవడంపై అవగాహనకు వచ్చాం: మంత్రి నిమ్మల

అమరావతి : కనీవినీ ఎరుగని రీతిలో గత సెప్టెంబరులో విజయవాడ నగరం వరద గుప్పిట్లో చిక్కుకోవడం తెలిసిందే. బుడమేరకు గండ్లు పడడంతో విజయవాడను జలవిలయం బారినపడింది. ఈ నేపథ్యంలో, నేడు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బుడమేరు వరద నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ, నాటి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే బుడమేరు ముంపునకు కారణం అని విమర్శించారు. బుడమేరు వరద నియంత్రణపై సీఎంకు సమగ్ర నివేదిక సమర్పిస్తామని, ఆ మేరకు అధికారులతో సమీక్షించామని తెలిపారు. బుడమేరు వరద వల్ల విజయవాడకు తీవ్ర నష్టం వాటిల్లిందని, విజయవాడ నగరాన్ని కాపాడుకోవడంపై ఓ అవగాహనకు వచ్చామని తెలిపారు. నీటిపారుదల, రెవెన్యూ, పురపాలక శాఖలు సంయుక్త ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుని నిధులు సమీకరించాలని నిర్ణయించినట్టు వివరించారు. బుడమేరు పాత కాలువ సామర్థ్యం 3 వేల క్యూసెక్కులకు పెంచాల్సి ఉంటుందని, సామర్థ్యం పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామని మంత్రి నిమ్మల వివరించారు. సమాంతరంగా కొత్త కాలువ తవ్వేందుకు కూడా అంచనాలకు ఆదేశించామని చెప్పారు. ఉప్పుటేరు మార్గాన్ని వెడల్పు చేయడం కూడా మరో కార్యాచరణ అని తెలిపారు. ఈ అంశాలన్నింటిపై చర్చించేందుకు ఈ నెల 18న మరోసారి సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి సమర్పించి, అనంతరం కేంద్రానికి పంపిస్తామని నిమ్మల వెల్లడించారు. సీఎం సూచనలకు అనుగుణంగా బుడమేరు కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని అన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ కూడా రాజకీయం చేశారు: మంత్రి నారాయణ

మరో మంత్రి నారాయణ మాట్లాడుతూ, సెప్టెంబరులో సంభవించిన వరదల వల్ల విజయవాడ నగర ప్రజలు 4 రోజుల పాటు నీటి ముంపులోనే ఉన్నారని వెల్లడించారు. కనీసం రోజువారీ అవసరాలకు కూడా నీరు అందని పరిస్థితి ఎదుర్కొన్నారని వివరించారు. రోజుకు 20 లక్షల నుంచి 30 లక్షల వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని చెప్పారు. వాటర్ బాటిళ్ల పంపిణీని కూడా వైసీపీ రాజకీయం చేసిందని మండిపడ్డారు. ఈ నెలాఖరు కల్లా పూర్తి నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పిస్తామని వెల్లడించారు. బుడమేరు కాల్వపై 3,750 ఆక్రమణలు ఉన్నాయని, కాలువ సామర్థ్యం పెంచితే ప్రవాహం బయటికి వెళ్లేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులా సమస్యలు పరిష్కారించాలని,కోరుతూ మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా ..సీఐటీయూలి రాష్ట్రవ్యాప్తంగా ఇరోజు పిలుపులో భాగంగా మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు గారికి వినతిపత్రం అందచేయటం జరిగింది.ఈ సందర్భంగాశుక్రవారం సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రేపల్లె అధ్యక్షులు డి.ప్రభాకరరావు మాట్లాడుతూలి రాష్ట్రంలోని 123




మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్,ఫిట్టర్,మెకానిక్, డ్రైవర్,టర్న్ కాక్,ఫంచరింగ్ వెల్డర్,పెయింటర్, గార్డినర్,కంప్యూటర్ ఆపరేటర్,వెటర్నరీ, సెక్యూరిటీ గార్డ్స్, వాచ్ మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13వేలమంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సరం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల 17రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఐఏఎస్ అధికారి 9మంది బృందంతో అధ్యయన కమిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోసం సూచించిన ఒప్పందాలను అమలుచేయాలి,అదేవిదంగా తక్షణం 2018సంవత్సరం వరకు పారిశుధ్య కార్మికులతో పాటు సమానంగా చెల్లించినట్లు జివో ఎంఎస్ నెంబర్ 36,తేది.1/3/2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలి.కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు-1970, ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలి,చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్,జాతీయసెలవులు అమలు చేయాలి,ఇంజనీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించినప్పుడు తప్పనిసరిగా టీఏ,డీఏలు చెల్లించాలి.గత సమ్మెకాల ఒప్పందాలలో భాగమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది సంవత్సరాలు సర్వీస్ గల వారి 75 వేల రూపాయలు,10సంవత్సరాల కంటే అదనంగా సర్వీస్ ఉన్నవారికి ఏడాదికి 2000 రూపాయలు అదనంగా ఇవ్వడం,ప్రమాద మృతులకు 5 లక్షల నుండి 7లక్షల రూపాయలకు ఎక్స్ గ్రేషియోపెంపు,దహన సంస్కారాలకు ఆర్థికసహాయం 15వేల నుండి 20వేల రూపాయలకు పెంపుకు సంబంధించిన జీవోలను వెంటనే జారీచేయాలి,ఈ కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కల్వకుంట్ల డి. ప్రభాకరరావు,కార్యదర్శి ఎన్.రవిబాబు,శివ, రవి,రాఘవేంద్రరావు, రమేష్,శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

## చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి

### డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు.శుక్రవారం రోజున జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండి ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రాల శ్రీనివాసరెడ్డి- యు.వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో 2025 సంవత్సర డి.టి.ఎఫ్. గోడ క్యాలెండర్,టేబుల్ క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి , అతిథులుగా కానుగంటి రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షుడు, సముద్రాల అంజయ్య జిల్లా కార్యదర్శి హాజరైయ్యారు.కార్యక్రమం లో రాజిరెడ్డి మాట్లాడుతూ.... సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్ క్రమబద్దీకరించాలని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు నెరవేర్చి,కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని, ఉద్యోగ భద్రత లేని చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదు, ఇలా అనడం సరైన పద్ధతి కాదు.ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులు త్వరగా విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డీ.ఏ. (డియర్ నెస్ అలవెన్స్,) లను త్వరగా విడుదల చేయాలని , పూర్తి మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.ఇట్టి కార్యక్రమానికి మండల డి.టి.ఎఫ్. నాయకులు ఏం.శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్ ,కే. శ్రీధర్ రెడ్డి ,పి.వీరేశం, ఎండి షరీఫ్, కృష్ణ ,సత్యనారాయణ, సమత ,లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## సీఎం కప్ లో భాగంగా స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు 1 కాంస్య పతకం




ఎటపాక జనవరి (జనం రిపోర్టర్ ): సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

## ఎన్టిపిసి సోలార్ ప్లాంట్ లో మంటలు....

### సోలర్ ప్లాంట్ ను వేరే ప్రదేశాలకు మార్చాలని స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు ప్రజల విజ్ఞప్తి....





రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం: జనవరి 03. భారతదేశానికి విద్యుత్తు అందిస్తున్న పెద్దపెల్లి జిల్లా రామగుండం ఎన్టిపిసి సోలార్ విద్యుత్ ప్లాంట్ లో బ్యాటరీ పేలడంతో మంటలు వెలుపడ్డాయి శుక్రవారం ఉదయం సోలార్ విద్యుత్ ప్లాంట్లో ఒకేసారి పెద్ద ఎత్తున పొగలు రావడంతో ఎన్టిపిసి ఫైర్, సేఫ్టీ అధికారులు ఫైర్ ఇంజన్ లను తీసుకొచ్చి మంటలను ఆర్పారు. జనరేట్ చేయడానికి ఉపయోగించే బ్యాటరీ పేలడంతో ఈ ప్రమాదం సంభవించిందని తెలిపారు. కొంత సమయం సోలార్ విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ అంతరాయం కలిగింది. జనవాసాల మధ్యనే సోలార్ విద్యుత్ ప్లాంటు ఉండడంతో, స్థానికంగా నివసించే ప్రజలు భయాందోళన కు గురయ్యారు. ఇప్పటికైనా ఊరు మధ్యలో ఉన్న రామగుండం సోలార్ ప్లాంట్ ను ఇతర ప్రాంతాలకు తరలించాలని స్థానికులు వాపోతున్నారు. అసలే రామగుండం ప్రాంతంలో దుమ్ము దూలి ఎక్కువ ఉండడంతో,సోలార్ ప్లాంట్ తో మరింత వేడి వస్తుందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఈ సోలార్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యేకి అధికారులకు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా పై వేటపాలెం ఎస్ ఐ ఉక్కుపాదం



వేటపాలెం(జనం రిపోర్టర్ ):ఇసుక అక్రమ రవాణా పై వేటపాలెం ఎస్ ఐ మీసాల వెంకటేశ్వర్లు ఉక్కు పాదం మోపారు. మండల పరిధి లో ని పందిళ్ళపల్లి గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టను శుక్రవారం పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చట్టరీత్యా నేరమని తెలిపారు. మండలంలో ఇసుక అక్రమ రవాణా దారులపై నిరంతరం నిఘాపెట్టి దాడులు చేస్తామన్నారు. ఇసుక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కార్మిక కర్షక రైతు కూలీలకు అండగా ఎర్రజెండా..!!

### భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాలు..!!

### జాల గూడెం గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా..!!

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్ ): చేవెళ్ల మండలంలోని జాల గూడెం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి అంజిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని దేశ స్వాతంత్రం కోసం కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిన ఘనత ఒక్క సిపిఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు దేశంలో ఎన్నో రంగు రంగుల పార్టీలు పుట్టుకొస్తూ ఉంటాయి కనుమరుగై పోతుంటాయి కానీ సిపిఐ పార్టీ మాత్రం సృష్టి ఉన్నంత వరకు మనిషిలో రక్తం ఉన్నంతవరకు బతికే ఉంటుందని కష్టజీవులకు ఎండిన డొక్కలకు కార్మిక కర్షక రైతులకు అండగా ఉండి నిరంతరం వారి హక్కుల సాధనకై పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క గొప్పతనాన్ని గ్రామ గ్రామాన వాడవాడల తెలియపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి ఆశా వర్కర్ కళావతి విజయమ్మ లలిత యశోద సుగుణమ్మ వెంకటమ్మ ఏఐటీయూసీ మండల నాయకులు యాదగిరి శ్రీకాంత్ పెంటయ్య బీరప్ప సత్తయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మొయినాబాద్ (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ వీప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ని ఈరోజు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరియు మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల తేదీ 8 నుండి 10 వరకు జరిగే మహోత్సవం కి ఆహ్వాన పత్రికలు అందజేశారు మరియు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి గారు , బాకరం వెంకట్ రెడ్డి ,



వెంకటాపురం మహేందర్ రెడ్డి , నవాబ్ పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుక్కన్నగారి శ్రీకాంత్ రెడ్డి, యూవజన కాంగ్రెస్ మాజీ మండల్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,యూవజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్,మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత అధ్యక్షత వహించా రు




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ): ఏలేశ్వరంప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్ ఎంపవ ర్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి అని, 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా



బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారని. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన మహా మహిల అని, సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణియని కొనియాడారు. ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పనిచేయాలని కోరారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ శ్రీమతి కే. శ్రీలక్ష్మి. కమిటీ సభ్యులు కుమారి మేరీ రోజులైనా సి.హెచ్. పుష్ప. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు శ్ర వీరభద్రరావు సతీష్ అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ భోజన పథకం నేటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):ఏలేశ్వరం:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. ఎస్. ఎస్. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు చెప్పి తూచా తప్పకుండా కళాశాలకు ప్రతిరోజు పంపించాలని,విద్యార్థులు చదువులు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల :(జనం రిపోర్టర్ ):మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. వారి జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు. పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓ ను ఆదేశించారు. ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, డిపిఓ ప్రభాకర్, మత్స్యశాఖ ఇన్చార్జ్ ఏడి, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):కొత్త సంవత్సరంలో మొదటి ఎన్నికలు, రాజకీయ పార్టీలకు మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే కానున్నాయి. ఇప్పటికే అధికారులు అన్ని పనులు దాదాపు పూర్తి చేశారు.సర్పంచులకు 30, వార్డు సభ్యులకు 20 గుర్తులు కూడా ఎంపిక చేశారు. ఇక వాటి ముద్రణకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. మరో వైపు ఆయా పార్టీలు సైతం పంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభించాయి. నూతన సంవత్సర వేడుకల నుంచే..ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఒక గ్రామపంచాయతీ నాయకుడు తానే సర్పంచి అభ్యర్థినని ప్రకటించుకున్నాడు. తనకే పెద్ద నాయకుల ఆశీస్సులు ఉన్నాయని సదరు నాయకుడు సోషల్ మీడియా వేదికగా ప్రకటించుకోవడం ఆ మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి పరిస్థితి చాలా గ్రామపంచాయతీలలో ఉంది. కొన్నింట్లో నూతన సంవత్సర వేడుకలకు భారీగా ఖర్చు చేసి ఓటర్లను ఆకట్టుకునేందుకు విందులు కూడా ఏర్పాటు చేశారు. కొన్ని పంచాయతీలలో అధికార పార్టీ నాయకులలోనే ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతున్నారు. పెద్ద నాయకులు వీరిలో ఎవరినీ నిలువరించే పరిస్థితి కూడా లేదు. ఆయా పంచాయతీలలో కొంత గందరగోళ పరిస్థితి




నెలకొంది. ఇప్పటికే సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ కోసం కష్టపడిన వారికే అవకాశాలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ చాలా పంచాయతీల్లో అలా కాకుండా.. పార్టీలు మారి వచ్చిన వారే ముందు వరుసలో నిలిచిన పరిస్థితి కూడా ఉంది.ఎవరు గెలిచినా మనోడే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది. మరో నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. ఆయా గ్రామాల పరిస్థితిని బట్టి పోటీ అధికంగా ఉన్న చోట నిర్ణయం వారికే వదిలేసి ఎవరు గెలిచినా వారు తమ పార్టీ అని చెప్పుకొనే పరిస్థితి ఉంది. ఇతర పార్టీల నుంచి గెలిచినా అధికార పార్టీలోకి మారడం ఇటీవలి కాలంలో మామూలైంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పురపాలక ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు అనేక మంది భారాస పార్టీలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. వారిలో కొందరు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. పోటీ గట్టిగా ఉండి, చర్చల వల్ల ఎవ్వరూ తగ్గని గ్రామాల్లో.. వారిని పోటీ పడనిచ్చి గెలిచిన అభ్యర్థిని పార్టీ అభ్యర్థి అని ప్రకటించాలన్న ప్రతిపాదన కూడా కొన్ని గ్రామాల నుంచి నాయకులే నియోజకవర్గస్థాయి నాయకులకు చెబుతున్న పరిస్థితులు ఉన్నాయి.

## మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఇఓ రేణుకాదేవి, జిల్లా అధికారులు, విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల గావించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు.సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి , ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాల లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



వెల్గటూర్:(జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. శహిదోద్దిన్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతల మీద అలు పెరుగని పోరాటం చేశారని, మహిళాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త , అట్టడుగు వర్గాలలో విజ్ఞానాన్ని పెంపొందించడం, గొప్ప కవి రచయిత్రి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. జ్యోతి, ఎ. రాజేష్, మహిళా ఉపాధ్యాయులు శ్రావణి, అంజలి కార్తీక ,సమత , వి. శిరీష , మంజు భార్గవి , నవ్య,శ్రీ లేఖ , వనజ, మల్లేశ్వరి, రజిత , మమత , సాహితి ,ఆండాళ్, అనూష, శిరీష, స్వప్న, సువర్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.

## అమరచింత పెద్ద చెరువు నుండి సాగునీరు విడుదల



అమరచింత వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ): అమరచింత పెద్ద చెరువు నుండి ఆయకట్టు రైతులకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అధికారులు సాగునీటిని విడుదల చేశారు. అమరచింత పెద్ద చెరువు కింద దాదాపు 5 ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. ఉదయం చెరువు వద్ద కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ యు కాల్ ఆయకట్టు అధ్యక్షులు పోసిరి గారి విష్ణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూము తెరిచి సాగునీటిని విడుదల చేశారు. సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆంజనేయులు మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి హనుమంతు నాయక్ తో పాటు పలువురు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఆత్మకూర్ వనపర్తి (జనం రిపోర్టర్ ):భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపన్యాసకులు లలితమ్మ వీణ శ్వేత చైతన్య రాణి పావని విమల అనిత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ, భారత దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళల విద్యాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఈ రోజు మహిళలు ఉన్నత స్థాయి లో నిలవడానికి సావిత్రిబాయి పూలే కారణమని అన్నారు.ఆనాడు మహిళలకు విద్య నిషేధం ఉన్నప్పటికీ మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి అనేక ఇబ్బందులు ఎదుర్కొని మహిళలకు విద్య నేర్పి వారి జీవితాల్లో వెలుగు నింపి నేడు మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానం సాధించడంలో ఈమె ప్రధాన పాత్ర కలిగి ఉందని అన్నారు. విద్య పట్ల ఈమె సేవలు ఎప్పుడికీ మరువలేమని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను విద్యార్థినీలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి లెక్చరర్స్ టీజే ,విశ్వేశ్వర్ రాఘవేంద్రరావు బాలకృష్ణ గౌడ్ రామన్ గౌడ్ బుచ్చయ్య సతీష్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అమరచింత

**భక్తిశ్రద్ధలతో 32వ అయ్యప్ప మహా పడిపూజ**
**కన్నుల పండువగా సాగిన అయ్యప్ప స్వామి పల్లకి సేవ కలశం ఊరేగింపు**
**అయ్యప్ప స్వామికి 216 కళాశాలతో అభిషేకం**
**మహా పడిపూజ లో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీతా డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్**



అమరచింత వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):అమరచింత పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి 32వ మహా పడిపూజ కార్యక్రమం గురు స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి స్వామివారి పల్లకి సేవ కలశం ఊరేగింపు అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో భాజ, భజంత్రీలతో పట్టణమంతా అయ్యప్ప నామస్మరణతో





మారుమోగింది. 10:30 గంటలకు కుంకుమార్చన స్వామి వారికి పుష్పాభిషేకం కణకాభిషేకం నెయ్యాభిషేకం పాలాభిషేకం వంటి కార్యక్రమాలు మదనాపురం గోపాలకృష్ణ గురుస్వామి అమరచింత గురుస్వామి మాకం నరసింహులు ఆలయ అర్చకులు దీపేష్ మిశ్రా స్వామివారి కి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి కి 20016 కలశాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పడి పూజలో అయ్యప్ప భక్తజన మండలి స్వామి వారి కీర్తనలు ఆలపించ గా భక్తులు తన్మయం చెందారు. పడిపూజ కార్యక్రమానికి అమరచింత నుండే కాక వివిధ ప్రాంతాల నుండి మహిళలు పురుషులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అయ్యప్ప పడి పూజలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ గురు స్వామి హాజరై జ్యోతులను వెలిగించి అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. తలపై కలశాన్ని పెట్టుకొని కేశం నాగరాజు గౌడ్ స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 216 మంది భక్తులు కలశ పూజలో పాల్గొన్నారు. మధ్యాహ్నం పడిపూజకు హాజరైన భక్తులకు దివంగత నేత నరసింహులు గౌడ్ కుమారులు శ్రీలన్ గౌడ్, నాగరాజు గౌడ్, అశోక్ గౌడ్, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప మహా పడిపూజకు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మేడం కృష్ణయ్య ఉపాధ్యక్షులు నర్సులు గౌడ్ అంజన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కామా భాస్కర్ కోశాధికారి తోకలి రమేష్ సహాయ కార్యదర్శి రాజశేఖర్ కార్య నిర్వహణ కార్యదర్శులు కమలాకర్ గౌడ్, దేవరకొండ పాండు, లచ్చన్న గౌడ్, శంకర్ ,పారుపల్లి వీరన్న, రవికాంత్, మహేందర్, పురుషోత్తం గౌడ్, కేశవులు గౌడ్ తో పాటు సలహా కమిటీ బి సభ్యులు దేవరకొండ లచ్చన్న,కృష్ణారెడ్డి మేరవ రాజు, తాటికొండ రమేష్, చుక్క తిరుమలేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ...




మడకశిర:(జనం రిపోర్టర్ ):-మడకశిర మండల పరిధిలో గల ఆమిదాలగొంది జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశు లుమరియు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈ రేష్ పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశులు మరియు జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన చదువుకునే తొలి బాలికల పాఠశాలను నెలకొందన్నారు. మహిళల విద్యా కోసం స్రీ హక్కుల కోసం సావిత్రీ బాయి పూలే పోరాడని గుర్తు చేశారు బాల్య వివాహాలు సతి సహా గమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొని అడిగారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆమె స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని నేటితరం బాలికలు చదువుకోవాలని నేటి సమాజంలో ఉన్న అసమాన తలను రూపుమాపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త అడుగుజాడల్లో నడిచి సంఘసంస్కర్తగా ఎదిగిన సావిత్రిబాయి పూలే

### అమరచింత ఆత్మకూరు వనపర్తిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




(జనం రిపోర్టర్ ): చదువుల తల్లి సావిత్రి భాయి పూలే 194 వ,జయంతి వేడుకలు. అమరచింత ఆత్మకూర్ వనపర్తి ప్రాంతాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమరచింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్, సిపిఐ జండా కట్ట వద్ద దళిత హక్కుల పోరాట సమితి బాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళల విద్యాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఈ రోజు మహిళలు ఉన్నత స్థాయి లో నిలవడానికి సావిత్రిబాయి పూలే కారణమని అన్నారు.ఆనాడు మహిళలకు విద్య నిషేధం ఉన్నప్పటికీ మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి అనేక ఇబ్బందులు ఎదుర్కొని మహిళలకు విద్య నేర్పి వారి జీవితాల్లో వెలుగు నింపి నేడు మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానం సాధించడంలో ఈమె ప్రధాన పాత్ర కలిగి ఉందని అన్నారు. విద్య పట్ల ఈమె సేవలు ఎప్పుడికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయుడు జె.ఎల్. విక్టర్, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, కిన్నెర అర్జున్ కుమార్, టైలర్ రామ్మూర్తి, దేవరాజ్ ఫోటోగ్రాఫర్, కె .పెద్ద బాలరాజ్,ఎస్.శ్యామ్ సుమన్, పట్నం సూరి,బి.శేఖర్ ,నబి, సోనీ అక్బర్, ధర్మపురం టైలర్ కురుమన్న, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## వైసిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



(కనిగిరి(జనం రిపోర్టర్ ): కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరి పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళలర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు మొదటి మహిళా ఉపాధ్యాయునిగా ఆమె అందించిన విద్యా దీపం నేడు ఎందరో మహిళల ను ఉపాధ్యాయునుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. కార్యక్రమంలో కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,ఎస్సీనాయకులు కటికల వెంకటరత్నం, హనుమంతునిపాడు మండల సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, కనిగిరి పట్టణ నాయకులు గోవర్ధన్ రెడ్డి,వెలిగండ్ల మండల నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బిల శ్రీను, మహేందర్ రెడ్డి, మహిళ నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత తదితరులు పాల్గొన్నారు

## సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభం..



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పురపాలక సంఘంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కసుకర్రు రోడ్డులోని మురుగు కాలువలు సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించారు. వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు పారుదల లేక దోమల ఉధృతం అవుతున్న ఫిర్యాదు మేరకు సిల్ట్ తొలగింపు కార్యక్రమం ప్రారంభించినట్లు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. వ్యాపారులు, చిరు వ్యాపారులు తమ వ్యర్థాలను మురుగు కాలువల్లో వెయ్యరాదని హెచ్చరించారు. వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో మాంజ వాడకం నిషేధం....

## నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు.... గోదావరిఖని ఏసిపి.....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 03. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో "చైనా మాంజ పై" నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా "చైనా మాంజ "విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత "చైనా మంజా" వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ తెలిపారు. "చైనా మాంజా" అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## తాతపూడి గ్రేస్ ను పరామర్శించిన దద్దాల

## గ్రేస్ కు 20వేలు ఆర్థిక సహాయం చేసిన దద్దాల నారాయణ యాదవ్



(కనిగిరి :(జనం రిపోర్టర్ ):వెలిగండ్ల మండలం రామగోపాలపురం ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి ఏలియా కుమార్తే తాతపూడి గ్రేస్ గురువారం రాత్రి తండ్రితో కలిసి వెలిగండ్ల నుండి కనిగిరి వస్తున్నా సమయంలో ప్రమాదపు సాత్తు బైక్ మీద నుండి జారిపడి బలమైన గాయాలు అవ్వటంతో ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాస్పిటల్ కి వెళ్లి ఐసియు లో ఉన్నా గ్రేస్ ను పరామర్శించి ఆమే ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్య ఖర్చులు నిమిత్తం 20వేలు ఆర్థికసహాయం చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుప్పనబోయినవెంకటరామయ్య, వెంకటయ్య,వెంకటరెడ్డి, రాగిపిండి కృష్ణారెడ్డి,గురవయ్య,మూలే రాజశేఖర్ రెడ్డి,నవీన్,విక్రమ్,ప్రభుదాసు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పొన్నూరు ఎస్సై ముగ్గురు సిబ్బందిపై కేసు నమోదు.




పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ ఎస్సై రాజకుమార్ మరో ముగ్గురు సిబ్బందిపై పొన్నూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. గత నెల 26వ తేదీన మాచవరం గ్రామంలో చిన్న ఘర్షణల నేపథ్యంలో క్షతగాత్రుని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించేందుకు వెళ్లిన పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది బేతాళం ప్రకాశరావును వైద్యశాల డాక్టర్ ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వెళ్లి ఎస్ఐ రాజకుమార్ ముగ్గురు సిబ్బంది స్టేషన్కు తీసుకువచ్చి లాఠీలతో హింసించటమే కాకుండా అవమానించారు. ఈ ఘటనకు నిరసనగా పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు గతవారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు పొన్నూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజకుమార్ మరో ముగ్గురి సిబ్బందిపై కేసు నమోదు చేశారు. డాక్టర్ ఫిర్యాదు పై న్యాయవాది బేతాళం ప్రకాశరావు పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## పొన్నూరు అర్బన్ ఎస్సై ముగ్గురు సిబ్బందిపై కేసు నమోదు.

పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ ఎస్సై రాజకుమార్ మరో ముగ్గురు సిబ్బందిపై పొన్నూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. గత నెల 26వ తేదీన మాచవరం గ్రామంలో చిన్న ఘర్షణల నేపథ్యంలో క్షతగాత్రుని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించేందుకు వెళ్లిన పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది బేతాళం ప్రకాశరావును వైద్యశాల డాక్టర్ ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వెళ్లి ఎస్ఐ రాజకుమార్ ముగ్గురు సిబ్బంది స్టేషన్కు తీసుకువచ్చి లాఠీలతో హింసించటమే కాకుండా అవమానించారు. ఈ ఘటనకు నిరసనగా పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు గతవారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు పొన్నూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజకుమార్ మరో ముగ్గురి సిబ్బందిపై కేసు నమోదు చేశారు. డాక్టర్ ఫిర్యాదు పై న్యాయవాది బేతాళం ప్రకాశరావు పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



(హనుమంత ునిపాడు (జనం రిపోర్టర్ ): శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని జడ్పీహెచ్ పాఠశాల మహమ్మదాపురం నందు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏతం శ్రీనివాసరావు,మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల తో పూజించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవ మరియు బాలిక విద్య ఉన్నతికి కృషి చేసిన విధానాన్ని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయినులను పాఠశాల సిబ్బంది శాలువాలతో సత్కరించడం జరిగింది

# ప్రతిభకు దక్కిన గౌరవం దరువు అంజన్నకు నంది అవార్డు

### నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి ,కళా రంగానికి ఎనలేని సేవలు అందించిన అంజన్న ఏమ్మెల్యే పాల్వాయి హరీష్

### తెలంగాణ ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన అంజన్న : అంతడుపుల నాగరాజు

### నిరుద్యోగ కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న : అనుమోజ్ వెంకటేష్, కిరణ్

కుతుబుల్లాపూర్,(జనం రిపోర్టర్ ): ప్రతినిధి)తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడునిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు






పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ, దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని, నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని అన్నారు, ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది



తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు, దరువు అంజన్న తో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయంగత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడంఆనందదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేత విజ్ఞాన్స్ వర్సిటీ.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో 18వ ఎడిషన్ మహోత్సవ్ 2కే25లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేతగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ నిలిచింది. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసరావుపట ఇంజినీరింగ్ కళాశాలపై విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు 25 పరుగుల తేడాతో గెలిచి చాంపియన్స్‌గా నిలిచారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ తరుణ్ మల్ల 3 ఫోర్లతో 31 పరుగులు, అఫ్రీద్ ఖాన్ 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 22 పరుగులు, అభిషేక్ 18 పరుగులు, మాటిన్ 14 పరుగులు చేశారు. నరసరావుపేట కాలేజీ బౌలర్ మనోహర్‌కు 3 వికెట్లు లభించాయి. అనంతరం 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 74 పరుగులు మాత్రమే చేసి 25 పరుగుల తేడాతో ఓటమి చెందింది. నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ బ్యాట్స్‌మెన్‌లలో కెప్టెన్ అమర్ట్స్ 15, జయంత్ 14, షారుఖ్ ఖాన్ 12, జశ్వంత్ 12 పరుగులు చేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ బౌలర్లలో కెప్టెన్ తరుణ్ మల్లా, హర్షా చౌదరి, శుభం కుమార్, ఆకాష్, అభిషేక్‌లు చెరో వికెట్ సాధించి విజయంలో కీలకపాత్ర పోషించారు. మూడో స్థానంకు జరిగిన పోటీలో బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీపై ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కాలేజి 16 పరుగుల తేడాతో గెలుపొందింది. 18వ ఎడిషన్ మహోత్సవ్%-2కే25లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు విన్నర్‌కు రూ. 50,000, రన్నర్‌కు రూ.30,000, మూడో స్థానంకు రూ.20,000, నాలుగో స్థానంకు రూ.10,000 నగదు బహుమతులను అందజేస్తారు. క్రికెట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ సీహెచ్ అఫ్రీద్, బెస్ట్ బౌలర్ %-జీ.దీపక్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మల్ల తరుణ్ నిలిచారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్, కోచ్‌లు, మెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం హర్షనీయం

### డిగ్రీ విద్యార్థులకు కూడా తక్షణమే వర్తింప చేయండి

### ఎస్ ఫ్ఐ మాజీ నాయకులు పీవి శేషయ్య



(కనిగిరి (జనం రిపోర్టర్ ): ప్రభుత్వ జూనియర్ కళాశాల నందలి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ఈ నెల జనవరి ఒకటి 2025 నుండి అమలు చేసేందుకు జీవో నెంబర్ 40 విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పివి శేషయ్య హర్షం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో డిగ్రీ విద్యార్థులకు వర్తింప చేయకపోవడం అన్యాయం అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు ఈ సౌకర్యం కలిగించిందని, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన విద్యార్థి సంఘంగా మేము ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 2024 ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే అన్నా క్యాంటీన్ల నుండి మధ్యాహ్నము పూట భోజనం సరఫరా చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మరియు గౌరవ శాసనసభ్యులను కోరడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.తక్షణమే డిగ్రీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం వర్తింపజేసి, ఆకలి సమస్యనుంచి వారిని కాపాడేలా ప్రభుత్వం మానవతను చాటాలని, పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరుచున్నారు..

## మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ తప్పనిసరి

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల నిర్వాహణలో

### మండలం విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు




చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి లోని మండల వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష యందు ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు లొకేషన్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ....మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అనేటువంటిది అత్యవసరమైనదని తెలియజేశారు.నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ యందు చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల నుంచి శ్రీ రుత్విక్ మరియు కైరునిస కదండి బాలికల ఉన్నత పాఠశాల నుంచి భవ్య శ్రీ,కావ్య మోడల్ స్కూల్ నుంచి గౌతమ్, కేజీబీవీ నుంచి రమ్య మరియు మను శ్రీ మొదటి మరియు ద్వితీయ స్థానములకు ఎంపికయ్యారని వీరు జిల్లాస్థాయిలో పోటీలలో కూడా పాల్గొంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఇ. ల్.టీ. సి. కన్వీనర్ సత్యనారాయణ మూర్తి,నర్సయ్య, శివప్రసాద్, శారద మరియు సుధారాణి పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



చొప్పదండి,(జనం రిపోర్టర్ ): చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సార్ కొండ గంగయ్య శ్రీ సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఆమె మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు విద్యా పరంగా వెనుకపాటు పరిస్థితిని, మహిళల హక్కుల పోరాటానికి, స్వతంత్రతకు ఆమె కృషి చేసిందని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత సిరి చందన కీర్తి ప్రియ అక్షయ అక్షయ ,హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వైష్ణవి, భువన ను అభినందించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్ల పాటి వెంకటేశ్వరరావు స్కూల్ ప్రిన్సిపాల్: కోమలా దేవిలి



కుత్బుల్లాపూర్,(జనం రిపోర్టర్ ): (ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధి పద్మనగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోకో లో శిక్షణ తీసుకున్న వి వైష్ణవి, మరియు భువన వరంగల్ జిల్లాలో నిర్వహించిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కోకో ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 33 టీంలు పాల్గొన్నారు. వీటిలో హైదరాబాద్ కోకో టీం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ కోకో టీం లో ఆడిన వైష్ణవి మరియు భువన కి స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, నల్లపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కోమలా దేవి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ లో హైదరాబాద్ తరపున ఆడి విజయం సాధించినందుకు మాకు ఎంతో గర్వకారంగా ఉందని చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, అదేవిధంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ ను కూడ అభినందిస్తున్నామని తెలిపారు.

# రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



చొప్పదండి, జన్మదిన రేర్టర్, (జనం రిపోర్టర్ ):మండలంలోని రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునుటి శ్రీధర్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు.ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని కుల అంతరాలను తొలగించడానికి కృషి చేయాలని విద్యార్థులు కోరారు.అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇట్టి సందర్భంగా ఇద్దరు మహిళా ఉపాధ్యాయులకు శాలువాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్,గట్టు శ్రీవాణి,మాధవరపు శారద,సముద్రాల అంజయ్య,బండపల్లి మల్లికార్జున్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



కుతుబుల్లాపూర్,(జనం రిపోర్టర్ ): ప్రతినిధి)ఈరోజు 125 – గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలు



వారి నివాసం నందు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కార్యక్రమానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్వకేట్ కమలాకర్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూలే దంపతుల స్ఫూర్తితో ముందుకు సాగాలి... సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్...



రామగుండం,(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 03. మహాత్మ జ్యోతిబా పూలే, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకం అని, మనమంతా వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకొని టాక్స్ ఫిల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో చల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్షల్ దుర్గం నగేష్ , చల్లూరి శ్రీనివాస్ తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ. తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని, నిర్ణయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం ప్రకాష్, టాక్స్ పిల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయ ఉద్యోగి జిమ్మిడి చంద్రశేఖర్, మహిళ ఉద్యోగులు వాసంతి, రవళి , నికిత తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.... రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 03. సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-జనవరి -2025 నుండి 01-ఫిబ్రవరి -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-జనవరి -2025 నుండి 01-ఫిబ్రవరి -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# కొత్త సంవత్సరం పట్ల ఎందుకింత “ఆత్రుత”..?

## శుభాకాంక్షలు తెలపడంలోని అర్థం ఏమిటి? సాంప్రదాయంగా అభినందనలు తెలుపుకోవడమేనా..?లేక దీనికి శాస్త్రీయత హేతుబద్ధత ఉందా..? విలువల సాధనకు ఈ సందర్భం తోడ్పడుతుందా?

-వడ్డేపల్లి మల్లేశం



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదీ వచ్చేలోపు యువత, వ్యాపార వర్గాల వారు, పోలీసులు, ప్రభుత్వము, న్యాయ వ్యవస్థ సమాయాత్తంకావడం.... అంతకుమించి క్లబ్బులు పబ్బులు ఈవెంట్ల నిర్వాహకులు పెద్ద ఎత్తున సమాయత్తం కావడం నూతన సంవత్సర వేడుకలను విజయవంతం చేయడంతో పాటు తమ తమ వ్యాపారాలతో కోట్ల రూపాయలు దండుకోవడానికి చేస్తున్న కృషిని మనం గమనించవలసిన అవసరం ఉంది. కొత్త సంవత్సర సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీ దుకాణాలు క్లబ్బులు, పబ్బులు అన్ని రకాల వేదికలు ప్రభుత్వపరంగా



కొన్ని స్థావరాలు రంగురంగుల వెలుగు దివ్వెలతో సంసిద్ధం కావడాన్ని గమనిస్తే దీని వెనుక రాబోయే సంవత్సరంలో ప్రతి వ్యక్తి జీవితంలో మార్పు రావాలని కోరుకునే ఆత్రుత, అంతకుమించి ఆరాటం, తపన, కమిట్మెంట్ దాగి ఉందా? లేక ఇది సాంప్రదాయబద్ధంగా కేవలం ఆడంబరాల కోసం చేస్తున్న పన్నాగమా? అని ఆలోచించుకోవాల్సిన సందర్భంయిది. ప్రతి వ్యక్తి జీవితంలోనూ కష్టసుఖాలు సాధారణమైనప్పటికీ భవిష్యత్తు సంతోషంగా సుఖవంతంగా ఆత్మస్థైర్యంతో ప్రగతి దాయకంగా జరగాలని కోరుకుంటారు అందులో ఎలాంటి తప్పులేదు. అదే సందర్భంలో ఇతరులకు సంబంధించి కూడా తన మిత్రులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు బంధుమిత్రులు కూడా బాగుండాలని కోరుకోవడం కూడా మానవతా వాదానికి దర్పణంగా భావించాల్సిందే. అయితే ఈ పేరుతో కొనసాగుతున్నటువంటి ఆడంబరాలు, కేకుల కటింగు, వెలుగు దివ్వెలు, టపాసులు పేల్చడం, అంతకుమించినటువంటి క్లబ్బులు పబ్బులు ఈవెంట్ల నిర్వహణ పూర్తిగా వ్యాపార ధోరణితో జరగడం వలన పేద వర్గాలు కనీసం వాటిని కూడా చూడడానికి అవకాశం లేకుండా పోతున్నది. అయితే ఆ సందర్భాలలో మాత్రం జరుగుతున్నది ఏమైనా దేశాన్ని ఉద్ధరించే పని అంటే అదిలేదు.

### క్లబ్బులు పబ్బులు ఈవెంట్లో జరుగుతున్నది ఏమిటి?

గత సంవత్సరంలో అనుభవించిన కష్టాలు లేదా ఎదుర్కొన్న బాధలు ఇబ్బందులు అన్ని రాబోయే కాలంలో మరిచిపోవాలని దాని స్థానంలో మెరుగైన జీవితం గడపాలని ప్రతి వ్యక్తి కోరుకునే సందర్భం నూతన సంవత్సర ప్రారంభం.అయితే ప్రైవేటు రంగంలో కొనసాగుతున్నటువంటి క్లబ్బులు పబ్బులు ఈవెంట్ల నిర్వహణ అంతా కూడా వ్యాపారమయమై వందలు వేల రూపాయల టికెట్ తో నిర్వహించడం రాత్రి ఒకటి వరకు కూడా వాటిని కొనసాగించడం ఆ సందర్భంలో అనేక రకాలైన అకృత్యాలు అఘాయిత్యాలకు తెరతీయడాన్ని మనం గమనించవచ్చు. ఇక ఆడంబరాల పేరుతో మద్యపానం మత్తు పదార్థాలు వినియోగం అంతా ఇంతా కాదు. 2025 జనవరి ఒకటవ తేదీ సందర్భంగా 31 నాడు జరిగినటువంటి మద్యం అమ్మకాలు వినియోగాన్ని గమనించినప్పుడు పత్రికల్లో ప్రకటన ఆధారంగా 420 కోట్ల రూపాయల మద్యం అమ్మినట్లు ధ్రువీకరించడం అంటే ఇదేదో గొప్ప సాధించినట్టుగా పత్రికల్లో పతాక శీర్షికన రావడం సమాజాన్ని తప్పుతో పట్టించడమే... యువతను నాశనం చేయడమే... అనారోగ్య భారతాన్ని సృష్టించడమే అవుతుంది. ఇక ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు ముఖ్యంగా సిటీలలో కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్వహిస్తే ఏ రకమైన సామాజిక ప్రయోజనం కూడా మనకు తారసపడదు. అశ్లీల అర్ధనగ్న దృశ్యాలు, అశ్లీల సాహిత్యము, ఆడంబరాలు మాత్రమే తప్ప మానవ జీవిత విలువలు, భవిష్యత్తు కర్తవ్యాలు, గెలుపు ఓటముల పునరాలోచన, భవిష్యత్తు పైన విశ్వాసంతో పనిచేయాలనే సందేశాలు కానీ చర్చలు కానీ ఏమాత్రం కన్పడవు. కేవలం తాత్కాలికంగా సంతోషపెట్టి మత్తులో ధించి ఆకృత్యాలకు పాల్పడే విధంగా ఆకర్షణను కొనసాగించడానికి మాత్రమే తోడ్పడుతున్నటువంటి ఈ కార్యక్రమాలను ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించాల్సినటువంటి అవసరం ఉంది. పెద్ద మొత్తంలో టికెట్ తో ఈ వెంట్ ను చూడాలంటే సామాన్యులకు సాధ్యం కాదు కదా అలాంటప్పుడు ప్రభుత్వ పరంగానే గ్రామాలలో పట్టణాలలో వీధులు వాడలు వార్డుల వారీగా నూతన సంవత్సర సందర్భంగా కార్యక్రమాలను ఉచితంగా నిర్వహించి అనుభవజ్ఞ చేత ప్రసంగాలు ఇప్పించడం ద్వారా తమ జీవితాలలో రావలసిన మార్పులకు సరైనటువంటి మార్గ నిర్దేశాన్ని పొందే అవకాశం ఉంటుంది. కొన్ని రంగాలలో లబ్ద ప్రతిష్టులైన వాళ్లు, నిపుణులు, మేధావుల ద్వారా స్ఫూర్తివ%శీ%తమైన ప్రసంగాలను కొనసాగించినట్టయితే ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పేదలు, విద్యార్థులు యువత ఎంతో స్ఫూర్తిని పొందే అవకాశం ఉంటుంది ఆ రకంగా ఈ కార్యక్రమాలను కొత్త సంవత్సర సందర్భాన్ని ప్రయోజనాత్మకంగా తీ ర్చిదిద్దాలి కానీ ఆడంబరాలకు తల పెడుతూ ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం మూర?త్వం.

### కొత్త జీవితానికి ఈ సందర్భం తోడ్పడాలి..పరస్పర శుభాకాంక్షలు ఆ కోణంలో ఉండాలి..

సాధారణంగా 31 డిసెంబర్ రాత్రి మొదలయ్యే ఈ కార్యక్రమాలు రెండు మూడు రోజులపాటు కూడా పరస్పర శుభాకాంక్షలు తెలుపుకోవడంతో కొనసాగుతుంటాయి. కేవలం మొక్కుబడిగా అభినందనలు తెలుపడం వేరు అందులోని అంతరార్థాన్ని గుర్తించడం వేరు. ప్రతి సందర్భానికి ప్రయోజనం, సార్థకత ఉన్నట్టే ఈ సందర్భాన్ని కూడా మనం వినియోగించుకోవలసిన అవసరం ఉంది. అంటే “ఒకరి అనుభవాలను మరొకరు గ్రహించడం, ఒకరి వైఫల్యాలు విజయాలను సేకరించడం, తమ పొరపాట్లు తప్పిదాలను సవరించుకోవడం, గతంలో జరిగినటువంటి అపశృతులు మళ్లీ కొత్త సంవత్సరంలో జరగకుండా చూసుకోవడానికి మార్గాలను అన్వేషించడం, వీలైతే ఇతరుల ద్వారా సలహాలను స్వీకరించడం, గత సంవత్సరం చేసినటువంటి తప్పులు ఏమైనా ఉంటే వాటిని పూర్తిగా ప్రక్షాళన చేసుకోవడానికి మనస్ఫూర్తిగా ప్రకటించడం వంటి కార్యక్రమాలతో ఈ నూతన సంవత్సర వేడుకలు జరగాల్సినటువంటి అవసరం ఉంది”.. విద్యార్థులు ఉద్యోగులు వ్యాపార వర్గాల వారు యువత వృద్ధులు మహిళలు రచయితలు, కవులు, కళాకారులు రైతులు శ్రామికులు విభిన్న వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూనే రాబోయే కాలంలో మరింత స్ఫూర్తివంతమైన జీవితాన్ని పొందడానికి, హక్కులను సాధించుకోవడానికి, బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి, అవసరమైతే చట్టబద్ధంగా పాలకులను ప్రశ్నించడం ద్వారా రాజ్యాంగబద్ధమైన హక్కులను పొందడానికి సంసిద్ధమై ఉమ్మడిగా సమాయత్తం కావలసిన సందర్భం కూడా ఇది అని గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రణాళికలు ఏమిటి? లక్ష్యాలు, ఆచరణకు సంబంధించినటువంటి కార్యక్రమాలను ప్రకటించుకోవడం కూడా ఈ రోజున జరగాల్సిన అవసరం ఉంది. కానీ ఇలాంటి అంశాలు ఏమీ లేకుండా కేవలం మద్యం తాగడం, మత్తు పదార్థాలతో ఊరేగడం, మాంసాహారంతో ప్రతి కుటుంబం కూడా వందలు వేల రూపాయలను ఖర్చు చేసి ఆడంబరంగా గడపడానికి మాత్రమే వెచ్చిస్తే కేవలం మొక్కుబడిగా లక్ష్యము లేని క్షణకాల ప్రయోజనాన్ని మాత్రం ఆశించే వ్యక్తులుగానే మిగిలిపోతారు. “ అసమానతలు అంతరాలు దోపిడీపీడనతో అనేక రకాలుగా విచ్ఛిన్నమైనటువంటి సామాజిక వ్యవస్థను కనీసం ఈ సందర్భంగా నైనా ప్రస్తావన చేసుకోవడం ద్వారా మనుషులందరూ సమానమే, మానవతా విలువలను మనం సంతరించుకోవాలి, తోటి మనిషిని సాటి మనిషిగా చూడగలగాలి,పేదరికం నిర్మూలించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలి, ఆ వైపుగా యువత ప్రభుత్వాలను ప్రశ్నించాలి, చట్టసభల్లో అలాంటి చర్చలు జరగాలి అని కోరుకునే యువత విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు ఈ రోజున శపథం తీసుకోవాల్సిన అవసరం కూడా ఎంతో ఉన్నది. “ ఇలాంటి కనీసమైనటువంటి ఆలోచన ఏదీ లేకుండా రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద నుండి సంపన్నులు కోటీశ్వరుల వరకు కూడా మొక్కుబడి వ్యాపకంగా ఈ సందర్భాన్ని కొనసాగిస్తే లక్ష్యాలను సాధించేది ఎప్పుడు? ప్రణాళికలు అమలు చేసి కొత్తదనాన్ని సాధించడం అసాధ్యమే కదా! అంటే చుక్కాని లేని నావలా ప్రయాణించే మానవ జీవితాలకు నూతన సంవత్సర సందర్భం ఒక మార్గాన్ని గమ్యాన్ని లక్ష్యాన్ని నిర్దేశించే విధంగా నిర్వహించుకోవడానికి ఇకనుండి అయినా వ్యక్తులు శక్తులు, సంఘాలు, సమూహాలు చివరికి ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలు పూ నుకుంటే మంచిది. వ్యాపార ధోరణిలోనైనా కొంత వాస్తవికత, సామాజిక జీవితాన్ని మేలవించే విధంగా కార్యక్రమాలు ఉంటే బాగుంటుంది.ప్రజా జీవితాలకు బాధ్యత వహించవలసిన ప్రభుత్వాలు గుడ్డిగా చూస్తూ అనుకరిస్తే జరిగే అనర్థాలకు కూడా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే194 జన్మదిన వేడుకలు

రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె తాలూకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమైక్య ఆధ్వర్యంలో శుక్రవారంనాడు పట్నంలోని అంబేద్కర్ విగ్రహ వద్ద ప్రముఖ సంఘసంస్కర్త సమాజ సేవకురాలు తొలి ఉపాధ్యాయురాలు దళిత పీడిత బడుగు బలహీన వర్గాల స్త్రీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి విద్య దాన కర్ణిగా పేరుపొందిన ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సమైక్య సభ్యులు నివాళులర్పించారు ఈ సందర్భంగా బాలికల విద్యకు ఆమె చేసిన సేవలు సమైక్య నాయకులు స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సమైక్య అధ్యక్షులు న్యాయవాది దారం సాంబశివరావు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు ఆర్గనైజేషన్ కార్యదర్శి సిహెచ్ నాగమల్లేశ్వరరావు మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు గౌరవాధ్యక్షుడు దాసరి అమర్నాథ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మణరావు ఉపాధ్యక్షులు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు నగరం మండలం కన్వీనర్ కంచర్ల వెంకట్రావు రేపల్లె మండల కన్వీనర్ కలిచేటి శ్రీనివాసరావు బీసీ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధి కొడాలి ఆనందరావు కిషోర్ బాబు వాగోలు రమేష్ వాగోలు బాబురావు ఆర్ ఈశ్వర్ తేజ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ చౌరస్తాలో ప్లాష్ కారులతో నిరసన..!!

**ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి..!!**

**ఉపాధ్యాయుల రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకురావాలి:!!**

**వికారాబాద్ లో టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటరత్నం ఆధ్వర్యంలో ..!!**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములు పై అయ్యప్ప స్వాముల ముసుగులో ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని వారిపై వెంటనే చర్యలు తీసుకొని దాడి చేసిన అయ్యప్ప మూకలపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని తక్షణమే ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని యన్ టి ఆర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయుడుతోనే విద్యార్థి కాళ్లు మొక్కించడం, అసభ్య పదజాలంతో దూషించడం, విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామనీ, ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడికి పాల్పడ్డ అయ్యప్ప మూకలను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం,ప్రధాన కార్యదర్శి ఎ రాములు కోశాధికారి మాయిస్ ఖాన్,జిల్లా కార్యదర్శులు బాబురావు పవన్ కుమార్, బసప్ప, శంకర్,ముత్యప్ప, వికారాబాద్ ,నవాబ్ పెట్,థరూర్, రాములు, తిరుపతయ్య,రవీందర్, పరమేశ్, అజయ్ కుమార్, అశోక్,అబ్దుల్ కవి, ప్రభాకర్, పరమేష్, వినోద్,రవీందర్,విజయ్ కుమార్, శివయ్య,వై నర్సింలు, బంటార అధ్యక్షులు వెంకట్ సీనియర్ నాయకులు టి రామచంద్రయ్య,రాజరత్నం, మోమిన్ పేట్ బాధ్యులు సర్దార్, కరుణాకర్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ కేటాయించిన ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ 4 సమీప స్థలాన్ని డంపింగ్ యార్డ్‌గా ఉపయోగించుకోవాలి.....

### -అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ..



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 03. డంపింగ్ యార్డ్ స్థలాన్ని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ముందుగా రామగుండం లోని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి, పూర్తి సామర్ధ్యంతో పని చేసేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని




ఆదేశించారు. నీటిని పూర్తిగా శుద్ధి చేసిన తరువాతనే బయటకు వదలాలని అన్నారు. అలాగే ప్లాంట్ లో పని చేసే సిబ్బందికి అవసరమైన మరుగు దొడ్లు తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ %-% 4 సమీపంలో డంపింగ్ యార్డ్ కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన స్థలం ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటిక ను సందర్శించారు. శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు , సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. శ్మశాన వాటికలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాయలింగు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ శాంతి స్వరూప్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## సావిత్రి భా పూలే జయంతిని

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం హర్షనీయం

**పూలే బి సి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కురుమ**



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):శుక్రవారం రోజున సావిత్రి బాయి పూలె 193 వ జయంతిని పురస్కరించుకొని జ్యోతిబా పూలే బి సి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో మంకమ్మతోటలోని సంఘం కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘణ నివాలి అర్పించడం జరిగినది. ఈ సందర్భముగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కురుమ మాట్లాడుచూ నేడు మహాత్మ జ్యోతి భా పూలే సతీమణి సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవముగా ప్రభుత్వం అధికారికముగా జరపడం హర్షించదగ్గ విషయమన్నారు. సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతార జిల్లా నయాగావ్ గ్రామములో నిరు పేద రైతు కుటుంబములో 1831 జనవరి 3 వ తేదీని జన్మంచినారన్నారు. సావిత్రి భాయి పూలే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది మహిళలకు విద్యను భోధించారన్నారు. భర్ మహాత్మ జ్యోతిబా పూలే అడుగు జాడల్లో నడిచి వెన్నుదన్ను గా నిలుస్తూ 1848లో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. 1852లో మహిళా సేవా మండల్ , మూఢ నమ్మకాల నిర్మూలనకు 1873లో సత్య సోధన సంస్థ ఏర్పాటు చేశారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళా యువత ముందుకు నడవాలన్నారు. ఆమె నిమ్న జాతి వారికి అండగా నిలిచారన్నారు. ఆమే భర్త తో కలిసి ఎన్నో కవితలు రాశారన్నారు. అంటరాని తన నిర్మూలనకు కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనకు ఈ తరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడప కోటేశ్ కుమార్, పెద్దిరాజు సత్యనారాయణ రాజు, గుండ లింగయ్య తదితరులు పాల్గోని నివాళులు అర్పించారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### సావిత్రిబాయి పూలే పోరాటం, త్యాగాలు మరువలేనివి

### కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి.. దేశంలో బాలికలకు పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సావిత్రీబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి (స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీఓ మహేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అజ్ఞానమే మన శత్రువు అని విద్యావంతులుగా మారి ఆ శత్రువును తుద ముట్టించాలన్న పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లోనే స్త్రీలను చైతన్యపరిచి కుల వ్యవస్థ, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఆమె చేసిన పోరాటం, త్యాగాలతోనే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివరించారు.డీఈవో జనార్ధన్ రావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజవొమ్మంగిలో సావిత్రిబాయి ఫూలే జయంతి



రాజవొమ్మంగి(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళ సహజ అక్షరాలు కోడూరి లోవరాజు అధ్యక్షతన మహిళా కార్యదర్శి శ్రీమతి టీ వీ ఎల్ ప్రసన్న నిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కౌన్సిలర్ వెంకటలక్ష్మి ముందుగా మహిళలందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు తొలి మహిళ సంఘసంస్కర్త పుట్టినరోజు స్త్రీ అభ్యుదయానికి బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ధీరోదాత్రి మన సావిత్రిబాయి పూలే అని బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనములను రూపుమాపడానికి ఆమె కృషి ఎనలేనిదని,సంఘసంస్కర్త పిల్లల్ని కణాలని కోరికను త్యాగం చేసి ప్రపంచమే ఇల్లుగా చేసుకుని అనాధల్ని తమ బిడ్డలుగా చూసుకున్న పవిత్రమూర్తి తమ జీవిత కాలంలో 54 పాఠశాల స్థాపించి అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన తొలి మహిళ ఉపాధ్యక్షురాలు సావిత్రిబాయి పూలే అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు,మహిళా అధ్యక్షురాలు కోడూరు లోవరాజు,అధ్యక్షులు పీవీ సుబ్బారావు ,ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బాబు,జిల్లా కార్యదర్శి తీగల బొజ్జియ్య జిల్లా కౌన్సిలర్స్,వెంకటలక్ష్మి, చోడి రాధ మండల కార్యదర్శి సత్యబాబు,మిరియాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## . ఏడు మండలాల పాత్రికేయులతో ఎమ్మెల్యే దంపతులు ఆత్మీయ సమ్మేళనం



రాజవొమ్మంగి,రంపచోడవరం (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని శుక్రవారం ఏడు మండలాలకు చెందిన పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారు విచ్చేసి పాత్రికేయులకు తొలిత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు 2025 నూతన సంవత్సర క్యాలెండర్స్ స్వీట్లు ను సమావేశానికి వచ్చిన మీడియా మిత్రులకు వారి స్వహస్తాలతో అందించడం జరిగింది మీడియా మిత్రులందరూ ఎమ్మెల్యేగా శిరీష దేవి గెలుపునకు,కూటమి పార్టీ



గెలుపునకు కృషి చేసారని తెలియజేస్తూ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు మీడియా మిత్రులందరూ మన ప్రభుత్వాభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా,ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని మీడియా మిత్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ పరిధిలో ఏడు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం,

### మూఢనమ్మకాలపై మోడల్ స్కూల్లో అవగాహన సదస్సు

## సిఐ ప్రకాష్ గౌడ్,



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ- సైన్సు- డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ....సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ పలువురికి పదవులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం బాపట్ల జిల్లాలోని రేపల్లె నియోజకవర్గం నుండి నిజాంపట్నం కోటేశ్వరావు గారు బాపట్ల జిల్లా కార్యదర్శులు ఆర్గనైజేషనల్, కిట్టు సాంబశివారెడ్డి గారు బాపట్ల జిల్లా కార్యదర్శులు యాక్టివిటీ, ఉయ్యూరు శాంతి రాజుగారు బాపట్ల జిల్లా కార్యదర్శిలు యాక్టివిటీ, కర్రీ వెంకట కృష్ణారెడ్డి గారు బాపట్ల జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఒక కార్యకర్తకి ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా గౌరవించేలా చేసారని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసేలా అన్ని విధాలుగా డాక్టర్ గణేష్ గారికి సహాయ సహకారాలు అందిస్తానని, రాబోవు రోజుల్లో డాక్టర్ గణేష్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారి విజయానికి అహర్నిశలు కృషిచేసి వారి విజయానికి బాటలు వేస్తామని తద్వారా మరలా జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చూస్తారని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంలో డాక్టర్ ఈవూరు గణేష్ గారు రేపల్లె నియోజకవర్గం నుండి బాపట్ల జిల్లా కమిటీ కార్యదర్శులు యాక్టివిటీ, ఆర్గనైజేషన్, అధికార ప్రతినిధులు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిజాంపట్నం కోటేశ్వరావు గారు బాపట్ల జిల్లా కార్యదర్శులు ఆర్గనైజేషనల్, కిట్టు సాంబశివారెడ్డి గారు బాపట్ల జిల్లా కార్యదర్శులు యాక్టివిటీ, ఉయ్యూరు శాంతి రాజుగారు బాపట్ల జిల్లా కార్యదర్శిలు యాక్టివిటీ, కర్రీ వెంకట కృష్ణారెడ్డి గారు బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి

## పొన్నూరు న్యాయవాది పై పెట్టిన కేసును ఎత్తివేయాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):పొన్నూరు న్యాయవాది బేతాళ ప్రకాష్ రావు పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ జేశారుఉమ్మడి గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందినటువంటి న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై పొన్నూరు పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం బాపట్ల జిల్లా రేపల్లె తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మానవహారంగా ఏర్పడి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ బేతాళ ప్రకాష్ రావు పై పొన్నూరు పోలీసులు చేసిన భౌతిక దాడిని నిరసిస్తూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా వారు పొన్నూరు ఎస్సై పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కానీ పోలీసు అధికారులు ప్రకాష్ రావు పై పొన్నూరు హాస్పిటల్ ప్రభుత్వ డాక్టర్ విధులకు ఆటంకం కలిగించారని కుట్రకోణంతో కౌంటర్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. న్యాయవాదులపై పోలీసుల జులుం నశించాలని డిమాండ్ చేస్తూ ప్రకాష్ రావ్ పై నమోదు చేసిన కేసును వెంటనే ఎత్తివేయాలని లేకుంటే బార్ ఫెడరేషన్ తీర్మానం అనుసరించి అక్రమ కేసును ఎత్తివేసే వరకు ఎటువంటి కార్యచరణకైనా సిద్ధపడతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమం అనంతరం న్యాయవాదులు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త కవయిత్రి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## పాఠశాలలకు టాయిలెట్స్ మెటీరియల్ పంపిణి.





పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు విద్యాశాఖ వనరుల కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పాఠశాలలకు టాయిలెట్స్ మెటీరియల్స్ ను ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు టాయిలెట్స్ మెటీరియల్స్ ను అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం ప్రాధాన్యతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. పాఠశాల విద్యా కమిటీ సమన్వయంతో ఉపాధ్యాయులు ప్రతిరోజు టాయిలెట్స్ శుభ్రపరచాలని సూచించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని వెలికితీయాలి

### బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర





బాపట్ల (జనం రిపోర్టర్ ):విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని వెలికితీస్తూ ప్రోత్సహించే లక్ష్యంతో బాపట్ల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో శుక్రవారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిశాస్త్రవేత్తలుగా మారెందుకు సైన్స్ ఫెయిర్ లాంటి ప్రదర్శనలు తోడ్పడతాయని అన్నారు విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించ ుకుంటారన్నారు. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు మీ ద్వారా సాధ్యం కావాలన్నారు. ఇప్పటికే సాంకేతిక సాధనాల వినియోగం బాగా పెరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడానికి ఎప్పుడూ ముందుంటుందన్నారు. అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని సైన్స్ ఫెయిర్ లో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. పిల్లల్లో దాగివున్న తెలివితేటలను గుర్తించేందుకు ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడతాయన్నారు. అనంతరం వైద్య వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించి, ప్రయోగ ప్రదర్శనలను తిలకించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ ఎందరో శాస్త్రవేత్తలు కనిపెట్టిన పరిశోధనల గురించి వివరించారు. సృజనాత్మకంగా ఆలోచించి మంచి ప్రాజెక్టులు రూపొందించాలని సూచించారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే తరానికి కావలసినటువంటి అనేక సాధనాలను కనిపెట్టే బాధ్యత మీపై ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి దక్షిణ భారత స్థాయికి బాపట్ల జిల్లా విద్యార్థులు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఉప విద్యాశాఖ అధికారులు ఎ శ్రీనివాసరావు జి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు డి ప్రసాదరావు నిరంజన్ జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ సైన్స్ కో ఆర్డినేటర్లు ఎ శ్రీనివాస రావు,పవని భాను చంద్ర,వై.వై.రావు,సికిందర్ మీర్జాన్ వివిధ మండలాల ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 25 మండలాల నుండి 175 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొని మొత్తం గా 75 ప్రాజెక్టులను చక్కగా వివరించారు.

## మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణ

**ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**

**ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రజాప్రభుత్వం..**

**నీలం మధు ముదిరాజ్..చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..**



జిన్నారం (జనం రిపోర్టర్ ):మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె గో గేట్ ఎడ్యుకేషన కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు.మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరం (జనం రిపోర్టర్ ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని శనివారం ఉదయం 11:30 గంటలకు రంపచోడవరం నియోజకవర్గం,అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,ఆమె భర్త నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ దంపతులు ప్రారంభిస్తున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు,ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు,మీడియామిత్రులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆమె కోరారు

## సీనియర్ ఉపాధ్యాయిని బేబీ రాణికి ఘన సన్మానం....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 03. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ యుపిఎస్ దుర్గయ్య పల్లి పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయురాలు బేబీ రాణి మెడలో పూలమాల వేసి శాలువాతో ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్ నిర్వాహకురాలు మాట్లాడుతూ దుర్గం ప్రమీల నగేష్ మాట్లాడుతూ బేబీ రాణి టీచర్ నిస్వార్థంగా అంకిత భావంతో పేద విద్యార్థులకు విద్యను అందించారని అన్నారు. విరామం లేకుండా తన ఆరోగ్యం పట్ల శ్రద్ధను మరచి నిరంతరాయంగా విద్యార్థులకు విద్యను అందించడంలో ముందుంటున్నారని కొని ఆడారు. గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజకవర్గంలో మహిళా సాధికారత, మహిళ అభ్యుదయం కోసం కృషి చేస్తున్న బేబీ రాణి టీచర్ ను ప్రత్యేకంగా సమతా ఫౌండేషన్ తరపున అభినందిస్తున్నామన్నారు. వారు ఆయురారోగ్యాలతో ఉంటూ ఎల్లప్పుడూ ఇలాగే వారి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత బేబీ రాణి టీచర్ మాట్లాడుతూ తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించానని సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని వారిని ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల స్థాయిలో అందరూ ఆదర్శ భావాలు నేర్చుకోవాలని పాఠశాలలో వారి జన్మదినాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని పేర్కొన్నారు. నా సేవలను గుర్తించి సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, ఉట్నూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను శుక్రవారం వెలగపూడి సచివాలయం లో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారుక్ షుబ్లీ , సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతులు మీదగా ఆవిష్కరింప చేశారు. అనంతరం ఆయనకు సమితి సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షూబ్లి ,పొన్నూరు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఖదీర్, షేక్ మెమన్ భాష , మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి పొ న్నూరు నియోజవర్గ అధ్యక్షులు సయ్యద్ జాఫర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు -2025.




గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రు నగర్ 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) గార్లు ఆయి శెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నెహ్రూ నగర్ ఆరవ లైన్ లో జనవరి ఒకటవ తారీఖు నుండి ఘనంగా నిర్వహించబడుతున్నాయి.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి



ఆశీస్సులతో శ్రీమాన్ వింజమూరి ఆకాష్ శ్రీనివాసచార్యులు వేద పండితులు గారి పర్యవేక్షణలో శ్రీ రంగనాయకి శ్రీ గోదా దేవి సహిత శ్రీ రంగనాథ స్వామి వారి ధనుర్మాస పూజలకు ఈనెల ఒకటవ తారీఖు నుండి 18వ తారీకు వరకు నిత్య కార్యక్రమాలు జరుగును. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో మహిళలకు ముగ్గులు పోటీలు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించబడతాయని, గుంటూరు పట్టణ ప్రజలందరూ ధనుర్మాస పూజలకు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవలసినదిగా మరియు సంక్రాంతి సంబరాలలో పాల్గొనవలసిందిగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) తెలిపియున్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరణ




గుడిబండ (జనం రిపోర్టర్ ):మండలం కేంద్రంలో ఉన్న ఎం జె పీ సమావేశం భవన నందు ఐసీడీఎస్ సూపర్ వైజర్ కమలమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీఓ గంగాధర్ మరియు సీడీపీఓ శాంతలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థికంగా ఎదగాలని గుడిబండ సీడీపీఓ డా.శాంతలక్ష్మి అన్నారు. ఉజ్వల,ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా కిషోరీలు వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనిద్దామని పిలుపునిచ్చారు.కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తునుమ మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య,ఆరోగ్యం,భద్రత,ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం లక్ష్యమని ఎంపీడీఓ గంగాధర్ తెలిపారు.ప్రతి గ్రామంలో బడి బయట ఉన్న కిశోరి బాల బాలికల సంఘాలను ఏర్పాటు చేసి 5 మోడ్యూల్స్ పై అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు సిడీపీఓ శాంత తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలునిర్వహించనున్నట్టు వెల్లడించారు.బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం,డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.కార్యక్రమలో మహిళా పోలీస్ దేవిబాయ్,టీచర్ రూప, రక్షిత, సంధ్య మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ సుధారాణి పీహెచ్ఎన్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## నారే గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

**మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి..!!**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, పవన్ కుమార్ ఆధ్వర్యంలో..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబు పేట్ మండలం పరిధిలోని నారే గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఉమ్మడి రంగారెడ్డి జిల్లాదళిత రత్న అవార్డు గ్రహీత బి శివరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ. సంఘ సేవకురాలు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన మహిళ



ఉపాధ్యాయుల దినోత్సవం గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదిన జనవరి మూడును దినోత్సవం ప్రకటిస్తూ ఈరోజు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సావిత్రబ్బాయికి అర్పించే నిజమైన నివ్వాలని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అన్ని బాలిక మరియు మహిళా విద్యుత్ కొరకు సావిత్రిబాయి హర్ష నీశలు కృషి చేయడం చనిగిదన్నారు. వారి త్యాగం పలంగానే ఈరోజు మహిళలు అన్ని రంగాలలోని రాణించకు కలిగి సమాన మజా అభివృద్ధిలో భాగమైనారని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్లు, మాజీ సర్పంచ్ గంగ్యడా పరమయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు వితలయ్య, రవి, మహేష్ నాయక్, పుష్పలత, బందెమ్మ, పద్మ, నాగరాణి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత వీరనారి సావిత్రి బాయి పూలే



రేపల్లె (జనం రిపోర్టర్ ):భారతీయ విద్య ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి అని బీసీ సంక్షేమసంఘలి రాష్ట్ర అధ్యక్షుడు కేసన్న శంకర్రావు అన్నారులి. సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు మండలంలోని బొర్రావారి పాలెంలి కేశన ఆధ్వర్యంలో తన నివాసంలో శుక్రవారం బీసీ సంఘంలి నాయకులతో కలసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికిలి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడులిటిడిపి నేత శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ గా మాట్లాడుతూలి మనదేశంలో మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణిలి. చీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూలదారులు వేసిన వీరవనితకనీస హక్కులను కాలరాస్తుంటే పోరాడిన ఉద్యమ ప్రభాత ప్రగతి శీలా నారిలి తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే దగ్గర ఓనమాలు దిద్ది ఉన్నత విద్యనుఅభ్యసించి భర్త అడుగుజాడలలొలి నడుస్తూ చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి ఉపాధ్యాయినిలి సావిత్రిబాయి పూలేఎన్నో అవమానాలను ఎదుర్కొనిలి అసమానతలను అధిగమించి సమరసత్వాను నెలకొల్పిన మహిళాలి మూర్తి పితృస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించి స్త్రీలలి అభ్యున్నతికి పాటుపడ్డ మహిళ చైతన్య దీపికస్త్రి జాతికే ఆణిముత్యం భావితర స్త్రి మూర్తులకు ఆదర్శ మహిళామణి స్ఫూర్తిదాతఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతులులి రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని శంకర్రావు కొని ఆడారు. ఆమె జయంతిలి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు.

## సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు చేయాలి..



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణములోని వెంకట సీతారామ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సభ జరిగింది. ఈ సభలో గుంటూరు రీజియన్ అధ్యక్షుడు రావిపాటి ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు సుప్రీంకోర్టు ప్రకటించిన రూ .7500 మృతి ఇవ్వాలని అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున్న రూ 2000 సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు మారిన వీరి సమస్యలు పట్టించుకోవటం లేదని పేర్కొన్నారు. రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వవలసిన హైయర్ పెన్షన్ కూడా ఇవ్వడం లేదని ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన విశ్రాంత ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణించేందుకు ప్రభుత్వ విసులుబాటు కల్పించడం శుభ పరిణామన్నారు. స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ రజాక్, రీజియన్ నాయకులు ఎంకే రెడ్డి, రాజు పాల్గొన్నారు. అనంతరం 75 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులు హుస్సేన్, మోహన్ రావు, వీఎం రావు ,సీఎం రావులకు సభ్యులు సన్మానం చేశారు. అనంతరం నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది.

## ఎం జె పి కళాశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో ఎం జె పి స్కూల్ నందుసావిత్రి బాయి పూలే 193 వ పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను శాలువా కప్పి పూల మాల వేసి సత్కరించారు ఉత్తమ మహిళా అధ్యాపకురాలుగా వైస్ ప్రిన్సిపాల్ లలిత ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల స్థాయిలో అందరూ ఆదర్శ భావాలు నేర్చుకోవాలని పాఠశాలలో 194వ జయంతిని పురస్కరించుకొని వారి జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లలిత, అనురాధ,మంజుల, దుర్గ, పార్వతి, అర్చన, శైలజ, ప్రమీల, అనిలమ్మ, శ్వేత , శివలింగప్ప, శ్రీనివాసుల,గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ యశ్వంత్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు ఎం జె పి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com